క్లుప్తంగా

వచ్చే నెల 2న టీపీఎఫ్ మహాసభ

ఇల్లెందు: ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు కోసం పోరాటం చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ మెంతెన వసంత రావు అన్నారు. ఆదివారం ఇల్లెందులోని కొత్త బస్టాండ్ సెంటర్‌లో టీపీఎఫ్ మహాసభల కర పత్రాలను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 2వ తేదీన ఖమ్మంలో ఉమ్మడి జిల్లా 4వ మహాసభ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్మికులకు ఎమ్మెల్యే కానుకలు


కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

ఇల్లెందు: మున్సిపల్ కార్మికులకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాల పాటి వెంకటేశ్వరరావు ఆదివారం కార్మికులకు చిరు కానుకలు అందజేశారు. మున్సిపల్ పాల కవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా ఈ కానుకలను అందజేయాలని నిర్ణయించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాషా, కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలీ, డీఈ మురళీ, ఏఈ శంకర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ ప్రారంభం

ఇల్లెందు: పట్టణంలో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌ను ఆదివారం రాత్రి ఎమ్మెల్యే కోరం కన కయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంక టేశ్వరరావులు ప్రారంభించారు. రూ.కోటితో స్విమ్మింగ్ పూల్, డ్రస్సింగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.

పాలకవర్గానికి వీడ్కోలు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సభ్యులకు వీడ్కోలు కార్యక్రమం జరగనుం దని కమిషనర్ శేషాంజన్‌స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకవర్గ (2020-2025) కాల పరిమితి పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిం దని, సభ్యులంతా ఉదయం 11 గంటల కల్లా హాజరు కావాలని పేర్కొన్నారు.

ముగిసిన మున్సిపల్ పాలన

ఇల్లెందు: ఇల్లెందు మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం ముగిసింది. జనవరి 27, 2000లో మున్సిపల్ పాలకవర్గం పదవీ ప్రమా ణ స్వీకారం చేసింది. ఆటుపోట్ల నడుమ ఐదేళ్లు గడిచిపోయింది. బీఆర్ఎస్‌లో గెలిచిన పాలక వర్గం కాంగ్రెస్‌లో కలిసి దిగిపోయింది. సోమ వారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అవుతుంది. మళ్లీ ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది.

కేటీపీఎస్ ఉద్యోగుల సిల్వర్ జూబ్లీ


ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యోగులు

పాల్వంచ: కేటీపీఎస్ 5వ దశ కర్మాగారంలో 2000 సంవత్సరంలో జేపీఏలుగా రిక్రూట్ అయిన ఉద్యోగుల సిల్వర్ జూబ్లీ వేడుక నిర్వ హించారు. ఆదివారం పట్టణ శివారు హిల్‌వ్యూ రిసార్ట్‌లో ఉద్యోగులంతా కలుసుకున్నారు. 25 సంవత్సరాల జర్నీలో మధురస్మృతులు, ఐక మత్యాన్ని గుర్తు చేసుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో జి.సురేష్, రాజు, అంబాల శ్రీను, సాంబయ్య, సురేష్, పాశం రవిబాబు, డి.నాగు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో పనులను తక్షణమే పూర్తి చేయాలి

కొత్తగూడెంఅర్బన్: భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పునరుద్ధరిస్తామని కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా అధికారులు పను లు పూర్తి చేయటం లేదని కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహ పాండు రంగాచార్యులు అన్నారు. ఈ సంవత్సరం మార్చి లోపు పనులు పూర్తి కాకపోతే మళ్లీ కొత్త బడ్జెట్ కోసం ఎదురు చూడాల్సి వస్తుంద న్నారు. 2022లో మొదలైన పనులు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. ఈ విషయమై రైల్వే శాఖ సెక్రెటరీకి, సీఎంకి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పం దించాలని కోరారు.

ఎగరని జాతీయ జెండా

టేకులపల్లి: దేశమంతా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తూ సం బరాలు జరుపుకుంటుంటే కొత్తతండా(పి) గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మాత్రం చిన్నారులు గణతంత్ర దినోత్సవ సంబరాలకు దూరమయ్యారు. గతంలోనూ వేడుకలు నిర్వ హించకుండా అంగన్‌వాడీ టీచర్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే ఆరోపణలు ఉన్నాయి. పలు మెమోలు కూడా వచ్చినట్లు సమాచారం.

రాజ్యాంగ సూత్రాలను పాటించాలి..

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, సింగరేణి, కేటీపీఎస్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ నాయ కుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ ఔన్న త్యాన్ని విద్యార్థులకు, ప్రజలకు దేశభక్తి ఆవశ్యకతను వివరించారు. రాజ్యాంగ ఆదేశ సూత్రాలకు, విలువలకు కట్టుబడి ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రతీఒక్కరు నడుచుకోవాలని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసు కున్న రాజ్యాంగ సూత్రాలు పౌరులందరికీ సమానమేనన్నారు. దీనిని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఎగుర వేస్తున్న దిండిగల రాజేందర్


సింగరేణి(కొత్తగూడెం): జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న సింగరేణి జీఎం షాలేంరాజు


మున్సిపల్‌లో కమిషనర్ శ్రీకాంత్, చైర్మన్ డీవీ


కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం క్లబ్‌లో...


చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో..


కొత్తగూడెం ఆర్టీసీ డిపోలో..


ఇల్లెందురూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..


పాల్వంచ: మాట్లాడుతున్న కేటీపీఎస్ సీఈ ప్రభాకర్‌రావు


యూసీఎఫ్ హాల్ వద్ద


జూలూరుపాడు తహసీల్‌లో..


కొత్తగూడెంఅర్బన్: గ్రంథాలయంలో...


కొత్తగూడెం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో...


ఇల్లెందురూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..


పాల్వంచరూరల్: అటవీ డివిజన్ కార్యాలయంలో..


సుజాతనగర్: తహసీల్దార్ కార్యాలయంలో..


టేకులపల్లి తహసీల్‌లో...


ఆటో వర్కర్స్ ఆధ్వర్యంలో...

జాతీయ పతాకంతో ర్యాలీ


పాల్వంచ: వంద మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


టేకులపల్లి: గ్రావిటీ పాఠశాలలో 100 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల మానవహారం

పాల్వంచ: గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఏఐఎం లీడ్ స్కూల్ ఆధ్వర్యంలో వం ద మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. శాస్త్రీరోడ్, మార్కెట్ రోడ్, కేఎస్‌పీ రోడ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా తహ సీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రిన్సిపాల్ నాగభూషణం.. అంబేద్కర్ దేశ ప్రజలకు చేసిన సేవను రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని వివరించారు. విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందాలన్నారు. దేశ నాయకుల వేషధా రణలతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. విద్యా ర్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజే తలకు బహుమతులు అందించారు.

టేకులపల్లి: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకుని టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం 100 మీటర్ల జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేశారు. దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అమర్‌సింగ్ కిలావత్, పాఠశాల కర స్పాండెంట్ బోడ పూన్యానాయక్, ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా బంద్

సూపర్‌బజార్(కొత్తగూడెం): విద్యుత్ లైన్ల మర మ్మతుల నేపథ్యంలో సోమవారం విద్యుత్ సర ఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ కొత్తగూడెం ఏడీఈ హేమచంద్రబాబు ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు బర్మాక్యాంప్, బాబుక్యాంప్, బర్లీఫీట్, సన్యాసి బస్తీ, మధుర బస్తీ, బస్టాండ్ ఏరియా, రామా టాకీస్ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాంసం దుకాణాన్ని తొలగించాలి

పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మాణం చేసిన శివాలయం పక్కనున్న మాసం దుకాణాన్ని మరో ప్రాంతానికి తరలించాలని పలువురు భక్తులు ఆదివారం అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం దుకాణం నడుపుతుండడాన్ని స్థానికులు ప్రశ్నిస్తే రౌడీలతో దాడులు చేయిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు భోజన కార్మికుల నిరసన

జూలూరుపాడు: మధ్యాహ్న భోజన కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమ వారం కలెక్టరేట్, డీఈఓ కార్యాలయం ఎదుట జర గనున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చే యాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే చాంద్‌పాషా పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐటీ యూసీ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక ఎం ఈఓ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిప త్రం అందజేశారు. లక్ష్మి, గడల మంగమ్మ, సుశీల, వరలక్ష్మి, సావిత్రి, లలిత, విజయ పాల్గొన్నారు.

ఊరంతా ఎడ్ల బండితో శుభాకాంక్షలు


ఎడ్ల బండిని లాగుతున్న సుందర్‌లాల్ కుటుంబం

ఇల్లెందు: మొన్నటి వరకు ఇసుక తోలుకుంటూ జీవనం సాగించే సుందర్‌లాల్ లోథ్.. గణతంత్ర దినోత్సవం రోజున ఆనందం వ్యక్తం చేశాడు. ఇతని 50 ఎకరాల భూమిని సింగరేణి గనుల కోసం తీసు కుని పరిహారం ఇవ్వలేదు. దీంతో ఏడేళ్లుగా తనకు న్యాయం చేయాలని సింగరేణి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా న్యాయం జరగలేదు. మూడు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చొర వతో కారేపల్లి బైపాస్ రోడ్‌లో ఎనిమిది ఎకరాల భూమి అప్పగించారు. ఆనాటి నుంచి ఎడ్ల బండితో ఇసుక తోలటం మానేశాడు. ఆదివారం బండి చుట్టూ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.. జై జవాన్.. జై కిసాన్.. జై విజ్ఞాన్.. అంటూ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డిల బ్యానర్‌ను కట్టు కుని అతని కుమారుడు సంజయ్, కుమార్తె, భార్య ఊరంతా బండి లాగుతూ శుభాకాంక్షలు తెలిపారు.

ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్

టేకులపల్లి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల తో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ గ్యారంటీగా ఏడో గ్యారంటీని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారంటీల అమలులో విఫలమ యిందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 20 చలో హైద రాబాద్ జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆదివారం టేకు లపల్లిలో ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. నాటి కేసీఆర్ పాలనను నేటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమ లు చేస్తోందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు రూ.2500, వికలాంగులకు, వితంతు వులకు రూ.4000 పింఛను తదితర గ్యారంటీల అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమ ర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వంపై ప్రజలు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, భూక్యా హర్జ్య, డి.ప్రసాద్, కోటిలింగం, ఎట్టి నరసిం హారావు, గుగులోతు రామచందర్, భూక్యా నర్సిం గ్, సమ్మయ్య, పొట్టయ్య, చింతా లాలమ్మ, బానోతు వెంకట్రాం, బాలు, బీక్యా పాల్గొన్నారు.


టేకులపల్లిలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

అయిలయ్య మృతి తీరని లోటు


కొత్తగూడెంఅర్బన్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జూలూరుపాడు: అయిలయ్యకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెంఅర్బన్: సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయ కులు, సుజాతనగర్ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కాసాని అయిలయ్య మృతి తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్ అన్నారు. ఆదివారం అయిలయ్య పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, బత్తుల వీరయ్య, దామోదర్ యాదవ్, రుక్మాంగధర్ బండారి, అన్వర్‌పాషా, సత్యనారాయణ, పెద్దమళ్ల నరేందర్ నాగబాబు, వినోద్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, సురేందర్ తదితరులున్నారు.

జూలూరుపాడు: సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయ కుడు కాసాని ఐలయ్య మృతికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. ఐలయ్య భౌతికాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాలోత్ మం గీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు, నున్నా రంగారావు, రాంశెట్టి నాగేశ్వరరావు, రామ కృష్ణ, భూక్యా అమ్ము, మిర్యాల కిరణ్, తదితరులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అదేవిధంగా కుటుంబసభ్యులకు నాయకు లు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అర్హులందరికీ దశలవారీగా 'సంక్షేమం'


కొత్తగూడెంరూరల్: మైలారంలో ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు

కొత్తగూడెంరూరల్: ప్రభుత్వ పథకాలు అర్హులంద రికీ దశల వారీగా వస్తాయని, ఎవరూ అధైర్యపడవ ద్దని జిల్లా వ్యవసాయ అధికారి, మండల స్పెషల్ అధికారి బాబూరావు అన్నారు. ఆదివారం లక్ష్మీదే విపల్లి మండలం మైలారం పంచాయతీలో ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు అర్హులందరికీ వస్తాయన్నారు. తహసీల్దార్ కేవీఆర్‌కే ప్రసాద్, ఎంపీడీఓ చలపతిరావు, ఎంపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామ పంచాయతీని ప్రభుత్వ పథకాల అమలుకు తొలి విడత ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఇం దిరమ్మ ఆత్మీయ భరోసా 43, ఇందిరమ్మ ఇళ్లు 206, రేషన్ కార్డులు 65, రైతు భరోసా మంజూరు పత్రా లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు అం కుబాబు, ఈజీఎస్ నుంచి సత్యనారాయణ గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సుజాతనగర్: ప్రభుత్వం అమలు చేయబోయే నాలుగు ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈఓ బి.నాగ లక్ష్మి అన్నారు. ఆదివారం కోమటిపల్లి గ్రామపం చాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఆమె ప్రారంభించారు. లబ్ధిదారులకు మంజూరు పత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి త్రినాథ్‌బాబు, తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, పంచాయతీ కార్యద ర్శి విజయలక్ష్మి, ఆర్ఐలు కాంతారావు, బాబు, ఏపీఓ చందర్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అధికారు లు అన్నారు. ఇందులో భాగంగా ఆదివారం అనం తారం గ్రామంలో జిల్లా పౌర సరఫరాల అధికారి(డీఎస్ఓ), మండల ప్రత్యేక అధికారి రుక్మిణీదేవి, తహసీల్దార్ కె.స్వాతిబిందు, ఎంపీడీఓ డి.కరుణాక ర్‌రెడ్డి, ఏఓ దీపక్ ఆనంద్ పథకాల పంపిణీని ప్రారంభించారు. రైతు భరోసా 350 మంది రైతు లు, రేషన్ కార్డులు 43, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 16, ఇందిరమ్మ ఇళ్లు 86 మంది లబ్ధిదారు లకు ఎంపిక పత్రాలను అందజేశారు.

పాల్వంచరూరల్: తోగ్గూడెం గ్రామంలో ఆదివారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ విద్యాచందన, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.విజయభాస్కర్‌రెడ్డి హాజరై ఇందిరమ్మ ఇళ్లు 169, రేషన్ కార్డులు 92, 120 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా 210 మంది రైతులకు ప్రొ సీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ వివేక్, వ్యవసాయశాఖాధికారి శంకర్, ఎం పీఓ నారాయణ, ఉపాధి హామి ఏపీఓ రంగా, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నాయకు లు కొండం వెంకన్న, ముత్యాల విశ్వనాథం, వీసం శెట్టి పూర్ణచందర్‌రావు, నాగరాజు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు బీమా అమలు చేయాలి..

వ్యవసాయ కార్మికులకు కార్మిక బీమా రూ.5లక్షలు అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వీసం శెట్టి పూర్ణచందర్‌రావు అదనపు కలెక్టర్ విద్యాచంద నకు వినతిపత్రం అందజేశారు.


పాల్వంచరూరల్: అదనపు కలెక్టర్ విద్యాచందనకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు


సుజాతనగర్: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి


జూలూరుపాడు: లబ్ధిదారులకు ఎంపిక పత్రాలు అందజేస్తున్న అధికారులు